
# సంస్కృతి, సంప్రదాయాలను కాపాడాలి: ఎంపీ



ఇంద్రవెల్లి: దేశంలో వివిధ ప్రాంతాల్లో ఉన్న సంస్కృతి, సంప్రదాయాలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎంపీ నగేష్ అన్నారు. దసరా పండగ సందర్భంగా మండలంలోని హర్కపూర్‌లో లంబాడలు నిర్వహించిన దసరా ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దుర్గాదేవిని దర్శించుకున్నారు. హోమం పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ దేశాలలో ఏడాదికి ఒకటి, రెండు పండగలు జరుపుకుంటే, మన దేశంలో ప్రతి నెల ఒక పండగను జరుపుకుంటామన్నారు. ఈ పండగల వల్ల ప్రతి ఒక్కరం కలుసుకుంటున్నామని గుర్తు చేశారు. వారి వారి సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతునే పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దుటకు పాఠశాలలకు పంపించాలని సూచనలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యను అందిస్తుందని, ప్రతి విద్యార్థికి ఉచిత భోజన వసతితో పాటు ఉచిత విద్యను ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకొచ్చారని అన్నారు. తనకు హర్కపూర్ తండాతో 18 ఏళ్లనుంచి అనుబంధం ఉందని గుర్తు చేశారు. హర్కపూర్ వాగుపై ప్రాజెక్టు నిర్మాణానికి కృషి చేస్తానని, ఈ ప్రాజెక్టు నిర్మాణం సమయంలో రైతులు అడ్డు వస్తే పనులు నిలిచిపోతాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. హర్కపూర్ గ్రామంలోని దుర్గాదేవి ఆలయ అభివృద్ధికి రూ.5 లక్షలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. తెరాస నాయకుడు రితేష్ రాఠోడ్ మాట్లాడుతూ.. హర్కపూర్ గ్రామస్థులు పండగను కలసి మెలసి నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ ఈ కార్యక్రమంలో ఆదిమ గిరిజన సలహా సంఘం ఛైర్మన్ కనక లక్కేరావు, ఎంపీపీ జాదవ్ మీరాబాయి, మాజీ ఎంపీపీ కనక తుకారాం, సర్పంచి మెస్రం నాగ్‌నాథ్, ఎంపీటీసీ సభ్యుడు హన్మంత్‌రావు, కో ఆప్షన్ సభ్యుడు మిర్జా జిలాని బేగ్, తెరాస జిల్లా ఉపాధ్యక్షుడు జీవీ రమణ, జిల్లా నాయకుడు కుంట నారాయణ, జాదవ్ ప్రకాశ్, ఆత్రం ధర్ము, గ్రామ నాయక్ చవాన్ ఉమాజీ, అభ్యుదయ కొలాం గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మడావి భీంరావు, అంద్ సేవా సంఘం జిల్లా కార్యదర్శి దశరథ్ మహారాజ్, మాజీ కో ఆప్షన్ సభ్యుడు ఎండీ మసూద్, గ్రామ మాజీ వీటీడీఏ అధ్య క్షుడు రాఠోడ్ రాంజీ, తెరాస నాయకులు రోహిదాస్ రాఠోడ్ వివిధ కుల సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హైదరాబాద్ ప్రాంతీయ వార్తలు

## ఉత్సవాలు దగ్గర చేస్తాయి



ఆదిలాబాద్ : కోసుల దూరంగా ఉన్నా ఉత్సవాలు వస్తే చాలు అందరూ దగ్గరవుతారని, అందుకే హిందూ సంస్కృతికి ఇదో నిదర్శనమని సనాతన హిందూ సమాజ్ ఉత్సవ సమితి జిల్లా అధ్యక్షుడు జగదీశ్ అగ్రవాల్ అన్నారు. జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ కూడలి సమీపంలో ఉన్న వెంకటేశ్వరాలయంలో కిసాన్ గణేష్ మండలి నిర్వహించిన దసరా మిలన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఇలాంటి కార్యక్రమం జిల్లాలోనే మొట్టమొదటి సారి నిర్వహించడం అభినందనీయమని, భవిష్యత్తులో ఉత్సవ సమితి ఆధ్వర్యంలో మరిన్ని సామాజిక, ఆధ్యాత్మిక, దేశభక్తికి సంబంధించిన కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. ప్రతిఒక్కరూ దసరా రోజున బంధువులతో పండగ జరుపుకొంటారని, మిత్రులను కలపడానికే దసరా మిలన్ కార్యక్రమాన్ని నిర్వహించడం దీని ముఖ్య ఉద్దేశ్యమన్నారు.

అనంతరం గణేష్ నవరాత్రుల సందర్భంగా శోభాయాత్రలో ఉత్తమంగా నిలిచిన సోమక్షత్రియ గణేష్ మండలి, కుమార్‌పేట్ జనతా గణేష్ మండలి, ఎకతా గణేష్ మండలి నిర్వాహకులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉత్సవ సమితి కార్యనిర్వాహక కార్యదర్శి కందుల రవీందర్, ఉపాధ్యక్షుడు సిడాం రాంకిషన్, కిసాన్ గణేష్ మండలి అధ్యక్ష, కార్యదర్శులు కొడూరి ఆనంద్‌రావు, గంద్రత్ సంతోష్, సభ్యులు రాజుయాదవ్, ఆర్యసమాజ్ సభ్యులు ఇందన్న, ఎక్‌నాథ్, వివిధ గణేష్ మండపాల నిర్వాహకులు, వివిధ వర్గాల ప్రముఖులు అరుణ్‌వె%ద్య, చాణక్య, వశిష్ఠ తదితరులు పాల్గొన్నారు.

## పూలలో శాస్త్రీయత దాగి ఉంది

ఉట్నూరు : బతుకమ్మ పండుగ మహిళలందరినీ కలిపే పండుగని, ఈ పండుగలోని పూలలో శాస్త్రీయత దాగి ఉందని ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యురాలు సయ్యద్ షహానాజ్‌ది అన్నారు. ఇటీవల మండల కేంద్రంతో పాటు లక్కారం, పెర్కగూడా, దంనపల్లిలో బతుకమ్మ, దుర్గాదేవి నిమజ్జనోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉట్నూరు డీఎస్పీ చంద్రప్రభు, సీఐ గణపతి జాదవ్, కేసీఆర్ సేవిక దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చారులతతో పాటు సయ్యద్ షహానాద్‌జీ ప్రధాన వక్తగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమెతో పాటు డీఎస్పీ చంద్రప్రభు మాట్లాడుతూ.. హిందూ సంప్రదాయంలో నిర్వహించుకునే పండుగలో బతుకమ్మ పండుగ ఒక్కటనీ ప్రతీ కార్యంలో స్త్రీ పాత్ర ఉందన్నారు. పండుగల ప్రాముఖ్యతతో పాటు సంస్కృతి సంప్రదాయాల గురించి వివరించారు. అనంతరం మహిళలు బతుకమ్మలతో సామూహికంగా పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు బొంత ఆశారెడ్డి, మర్సకోల తిరుపతి, ఎంపీపీ విమల, జడ్పీటీసీ సభ్యుడు జగ్జీవన్ నాయకులు హిందూఉత్సవ సమితి అధ్యక్ష కార్యదర్శులు సభ్యులు గ్రామస్థులు మహిళలు పాల్గొన్నారు.

### వడ్యాల్ చెరువులో మొసలి కలకలం

లక్ష్మణచాంద : మండలంలోని వడ్యాల్ గ్రామంలో ఉన్న చెరువుల్లో మొసలి కలకలం రేపుతోంది. గ్రామంలోని కుడికుంట, వడ్యాల్-చంద్రాపూర్ గ్రామాల మధ్య ఉన్న రెండు చెరువుల్లో మొసళ్లు ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు. చెరువుల్లోని చేపలను చంపేస్తున్నాయని మత్స్యకారులు వాపోతున్నారు.

## రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుంది: భట్టి



ఖానాపురం : రాష్ట్రంలో అరాచక, నిరంకుశత్వ పాలన సాగుతుందని కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు భట్టి విక్రమార్క ఆరోపించారు. దాడికి గురైన ప్రైవేటు ఆస్పత్రిని ఆదివారం భట్టి సందర్శించారు. ఐసీయూలోకి తమను అనుమతించలేదని రోగి బంధువులు వైద్యుడు, ఆస్పత్రి పై దాడి చేసిన నేపథ్యంలో భట్టి ఆస్పత్రిని సందర్శించారు. దాడికి గురైన వైద్యుడు డా.రవిని పరామర్శిం చారు. ఆస్పత్రి యాజమాన్యంతో మాట్లాడారు. ఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ రాష్ట్రంలో తెరాస అరాచకాలకు అంతే లేకుండా పోయిందన్నారు. ఇల్లెందులో తెరాస నాయకులు, కార్యకర్తలు మున్సిపల్ కమిషనర్ తన విధులు తాను నిర్వర్తించి నందుకు ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల ఎదుట దాడి చేసి గాయపరచడం ఎంత వరకు సబబన్నారు. ఇలా దాడులు చేస్తూ సమాజానికి ఏం చెప్పాలనుకుంటున్నారని ప్రశ్నించారు. ఖమ్మంలో వైద్యులు రాత్రి ధర్నా నిర్వహించి నిరసన తెలిపితే కనీసం స్థానిక ఎమ్మెల్యే వచ్చి పరామర్శించిన పాపాన పోలేదన్నారు. తెరాస నాయకులు ఒక్కరూ కూడా వైద్యుల పట్ల సానుభూతి చూపలేదన్నారు. రాష్ట్రంలో వ్యక్తుల పట్ల, సంస్థల పట్ల దాడులు చేసుకుంటూ పోతే సహించేది లేదని ప్రజలను ఎలా కాపాడుకోవాలో తమకు తెలుసన్నారు. దాడు లకు వ్యతిరేకంగా కార్యాచరణ చేపడతా మన్నారు. భట్టి వెంట జిల్లా అధ్యక్షుడు ఐతం సత్యం, కార్పొరేటర్లు వడ్డేబోయిన నరసింహారావు, బాల గంగాధర్ తిలక్, నాయకులు మిక్కిలినేని నరేంద్ర, తాజుద్దీన్, చోటా బాబా, సీతారాములు తదితరులు ఉన్నారు. ఖమ్మంలో వైద్యులపై దాడులను నిరసిస్తూ ఐఎంఏ ఆధ్వర్యంలో వైద్యులు అన్ని ప్రైవేటు ఆస్పత్రులో బయటి రోగులకు వైద్య సేవలు నిలిపి వేశారు.

## తారస్థాయికి సింగరేణి ఎన్నికల ప్రచారం

సత్తుపల్లి : సింగరేణిలో గుర్తింపు సంఘానికి ఈనెల 4న జరగనున్న ఎన్నికల ప్రచారం తారస్థాయికి చేరింది. ఆయా సంఘాల నాయకులతో పాటు, సంఘాలకు మద్దతుగా నిలచిన రాజకీయ పార్టీల నాయకులు ఓటర్లను ఆకట్టుకునేందుకు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. సత్తుపల్లి గని పరిధిలో 412 ఓట్లు ఉన్నాయి. ఖమ్మం ఎంపీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్థానిక తెరాసా, టీబీజీకేఎస్ నాయకులతో కలసి సత్తుపల్లి ఉపరితల గనివద్ద కార్మికులను కలిశారు. కార్మికుల సంక్షేమానికి తెరాస ప్రభుత్వం రెండు రోజుల క్రితం ప్రకటించిన సంక్షేమ పథకాలను వివరించారు. టీబీజీకేఎస్ గెలుపుతోనే కార్మికులకు మేలు జరగనుందని అన్నారు. ఆయన ఆ సంఘ నాయకులు చందర్, చెన్నకేశవరావు, సందిరి శ్రీనివాస్, మూర్తి, తెరాస బాధ్యులు మౌలాలి తదితరులు ఉన్నారు.

## మరో విడత స్వచ్ఛభారత్‌కు శ్రీకారం

తల్లాడ : మరో విడత స్వచ్ఛభారత్ కార్యక్రమానికి యువకులు శ్రీకారం చుట్టారు. మూడేళ్ల నాడు ప్రారంభమైన తొలి విడత స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని విస్తృత స్థాయిలో నిర్వహించటంలో ముందున్న తల్లాడ మండలం మల్లవరం గ్రామ యువకులు మరో విడత స్వచ్ఛ భారత్ ఉద్యమానికి అంకురార్పణ చేశారు. దాసరి వీరభద్రరావు యూత్ క్లబ్, ఐడియా సేవా సంస్థ ఆధ్వర్యంలో యువకులు స్వచ్ఛభారత్ కార్యక్రమం చేపట్టారు. మండల కేంద్రంలోని తల్లాడలో ప్రభుత్వ హోమియో వైద్యశాల ఆవరణను శుభ్రం చేశారు. యూత్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు దుగ్గిదేవర అజయ్‌కుమార్, గాదె కృష్ణారావు, దాసరి కృష్ణారావు, వినయ్, సభ్యులు ముత్యాలరావు, శివనాగబాబు, పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు సప్తపది లయన్స్‌క్లబ్ వితరణ

వేంసూరు : వీఎం బంజరు సప్తపది లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో వేంసూరులోని వృద్ధుల శరణాలయంలో వృద్ధులకు దుప్పట్లు, బక్కెట్లు, జగ్గులు వితరణగా ఇచ్చారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు మిట్టపల్లి జనార్దన్ ప్రసంగించారు.

క్లబ్ సభ్యుడు గుగ్గిళ్ల రవికుమార్ పుట్టినరోజు సందర్భంగా వేంసూరులో పేద వృద్ధులకు వితరణ ఇవ్వనున్నట్లు తెలిపారు. సప్తపది లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఏటా రూ. 2.5లక్షలు అంతర్జాతీయ సేవాసంస్థలకు పంపు తున్నామని, స్థానికంగా పెనుబల్లి చుట్టుపక్కల మండలాల్లో పేద విద్యార్థులు, ఇతరులకు సుమారు రూ. 5లక్షలు విలువైన సేవా, సహాయ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.

క్లబ్ ప్రతినిధులు వెల్ది జగన్మోహనరావు, అబ్దుల్ సలాం, పోట్రు వెంకటేశ్వరరావు, ప్రతినిధులు వెలివల మోహన్‌రావు, నాళ్ల జయరామ్, బెజవాడ మల్లి ఖార్జునరావు, నాయుడు గోపాలస్వామి, పెయ్యల యాకూబు, రహీమ్, గుగ్గిళ్ల రవి కుమార్, ఆయన కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మతసామరస్యానికి ప్రతీక మొహర్రం



తలమడుగు: తెలంగాణలో ఎంతో ఘనమైన చరిత్ర కలిగిన రుయ్యాడి పీరీలు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తోందని రాష్ట్ర అటవీశాఖ మంత్రి జోగురామన్న అన్నారు. మొహర్రం ఉత్సవాల్లో భాగంగా తలమడుగు మండలం రుయ్యాడి గ్రామంలోని పీరీలను దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ హిందువులు, ముస్లింలు కలిసికట్టుగా ఐకమత్యంతో భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం అభినందనీయమన్నారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయసహకారాలు ఉంటాయని పేర్కొన్నారు. తెలంగాణ సంస్కృతి సంప్రదా యాలకు అద్దం పట్టేలా ఉత్సవాలు నిర్వహించడం చాలా అభినందనీయమన్నారు.

ఇలాంటి గ్రామాలను స్ఫూర్తిగా తీసుకుని ఇతర గ్రామాలు సైతం ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలన్నారు. తర్వాత ఆదిలాబాద్ పార్లమెంటు సభ్యుడు గోడం నగేశ్ మాట్లాడుతూ ప్రజలందరూ నియమనిష్ఠలతో పక్షం రోజులుగా మద్యం మాంసాలకు దూరంగా ఉంటూ ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించడం గర్వించదగ్గ విషయమన్నారు. ఎమ్మెల్యే రాఠోడ్‌బాపురావు మాట్లాడుతూ గ్రామంలో చిన్నాపెద్దా తేడా లేకుండా అందరూ కలిసి పండగను నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు.

అక్కడి నుంచి తలమడుగు హస్సేన్‌హుస్సేన్ ఆలయంలో పూజలు చేశారు. తర్వాత సినీ నిర్మాత రవికిరణ్ పీరీలను దర్శించుకున్నారు. వెండి ఆభరణాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర పాడిపరిశ్రమ సహకార అభివృద్ధి సంస్థ ఛైర్మన్ లోకభూమారెడ్డి, తెరాస రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణగౌడ్, ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ రాజన్న, రితేశ్‌రాఠోడ్, మండల ఉపాధ్యక్షుడు శార్ధస్వామి, జక్కుల ప్రభాకర్, కనపర్తి చంద్రకాంత్, మొట్టెకిరణ్, కాటిపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, తిరుపతి, వెంకటస్వామి, ప్రేమ్‌సాగర్‌రెడ్డి, పోతారెడ్డి, నిమ్మలసుదర్శన్‌రెడ్డి, గడ్డం భూమారెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, ప్రకాశ్‌రెడ్డి,సాంబశివ్, మల్లేశ్‌యాదవ్, రజినీకాంత్‌రెడ్డి, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బంగారు బతుకమ్మ ఉయ్యాలో..

నేరడిగొండ: నేరడిగొండ మండలంలోని గౌలిగూడ గ్రామంలో ఘనంగా బతుకమ్మలను నిమజ్జనం చేశారు. మహిళలు నవరాత్రుల సందర్భంగా బతుకమ్మ బాయిని తవ్వి, గద్దెలను వైభవంగా అలంకరిస్తారు. నియమ నిష్టలతో, ఉపవాసదీక్షలతో, బతుకమ్మను కొలుస్తారు. నిత్యం భక్తిశ్రద్ధలతో బతుకమ్మకు పూజలు నిర్వహించారు. బతుకమ్మ బాయి నిత్యం బతుకమ్మ పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ కోలాటాలు ఆడారు. ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించి పంటలు బాగా పండాలని అందరు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకొని గ్రామంలోని స్థానిక వాగులో బతుకమ్మను నిమజ్జనం చేశారు.

భీంపూర్ : మండలంలో సద్దుల బతుకమ్మ(బొడ్డెమ్మ)సంబురాలు మహిళలు వేడుకగా జరుపుకొన్నారు. దసరా రోజున తీరొక్కపూలతో అలంకరించిన బతుకమ్మలను బాయి వద్దకు తీసుకెళ్లారు. రాత్రివేళ బతుకమ్మ ఆటపాటల్లో నిమగ్నమయ్యారు. వూరూవాడా కదిలివచ్చి ఉల్లాసంగా గడిపారు. బతుకమ్మలను పెన్‌గంగాతో పాటు, గ్రామసమీపంలోని ఒర్రెలు, వాగులు, వంకలు, చెరువుల్లో నిమ జ్జనం చేశారు. భీంపూర్ మండలంలోని పిప్పల్‌కోటి, నిపాని, అర్లి-టి, వడూర్, అంతర్గాం, కరంజి-టి, గోముత్రి, దనోర, అందర్‌బంద్, భీంపూర్ గ్రామాల్లో సద్దుల బతుకమ్మ సంబు రాలు ఆట..పాటలతో నృత్యాలు చేస్తూ ఆనం దంగా జరుపుకొన్నారు.

బజార్‌హత్నూర్: గౌరమ్మ.. బతుకమ్మలను తమ ఇంటి ఆడబిడ్డలుగా కొలిచి విద్యుత్తు కాంతుల నడుమ బతుకమ్మ పాటలతో మహిళలుబతుకమ్మ వేడుకల్లో భాగంగా మండలంలోని గొకొండ గ్రామంలో బతుకమ్మలతో ప్రదర్శనగా వెళ్లి సమీపంలోని చెరువులో నిమజ్జనం చేశారు. బతుకమ్మ సంబురాలు 9వ రోజు ఘనంగా నిర్వహించి మహిళలు అత్యధికంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో సర్పంచి పద్మాలతతో పాటు గ్రామ ఆడ పడుచులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ సాంస్కృతికం: జిల్లా కేంద్రంలో బతుకమ్మ సంబరాలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. ఆదివారం తిర్పెల్లి రామాలయం నుంచి బొజ్జవార్ ఆలయం వరకు బ్రాహ్మణ సమాజ్‌కు చెందిన వందలాది మహిళలు, యువతులు కోలాటలు ఆడుతూ నృత్యాలు చేశారు. ఈ సంబరాలు దీపావళి వరకు కొనసాగనున్నాయి.

## కొలువుదీరిన కొత్త మద్యం దుకాణాలు

ఖమ్మం : మద్యం వ్యాపారుల కాలపరిమితి ఆదివారం నుంచి ప్రారంభమైంది. రెండేళ్ల కాలపరిమితితో ఇటీవల దుకాణాలు దక్కించుకున్న వ్యాపారులు దుకాణాలు ఏర్పాటు చేశారు. దీంతో వ్యాపారులు మద్యం కొనుగోలు చేసేందుకు వైరాలోని మద్యం డిపోనకు తరలివచ్చారు. శని, ఆది సెలవుదినాలు కావడంతో వ్యాపారులు ముందుచూపుగా అంతకుముందే బ్యాంకుల్లో డీడీలు తీశారు. ఆ డీడీలతో వైరాలో మద్యం కొనుగోలు చేశారు. మొత్తంగా రూ.5.5 కోట్ల విలువైన అమ్మకాలు జరిగాయి. తొలిరోజు అమ్మకాలు వీటికి మూడు రెట్లు ఉండాల్సి ఉంది. కానీ సెలవు దినం కావడంతో పాటు ఏజెన్సీ ప్రాంతాల్లో పీసా చట్టం ద్వారా గ్రామసభ తీర్మానాలు ఇవ్వకపోవడంతో పలు దుకాణాల టెండర్లు ఆగిపోయాయి. వీటిని ఇంకా ఖరారు చేయలేదు. ఉభయ జిల్లాలో కొత్తగా టెండర్లు పొందిన 80 దుకాణదారులు మాత్రమే ఆదివారం మద్యం కొనుగోలు చేశారు. ఇన్‌ఛార్జి డీఎం ఆనంద్, సూపర్‌వె%జర్ రాధాకృష్ణ, డిపో ఎస్హె శ్రీహరి అమ్మకాలను పర్యవేక్షించారు. కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు మినహా నిబంధనల ప్రకారం ప్రధాన రహదారులకు ఇరువె%పులా 220 మీటర్ల దూరంలో దుకాణాలు ఏర్పాటు చేయాల్సి ఉండటంతో పలుచోట్ల చాలా లోపలకు దుకాణాలు ఏర్పాటు చేస్తున్నారు. ఇదే సమయంలో ఇళ్ల మధ్య దుకాణాలు ఏర్పాటు చేసేందుకు ప్రజల నుంచి నిరసనలు వ్యక్తమవుతున్నాయి.



గడువు ముగిసిన మద్యం వ్యాపారులు ఆబ్కారీ నిబంధనల ప్రకారం మిగిలిన సరకును మద్యం డిపోనకు తిరిగి అప్పగించి డబ్బును వెనక్కితీసుకోవాలి. కానీ వాస్తవానికి అలా జరగలేదు. ఒక్క లైసెన్సీ కూడా సరకు మిగిలిందని తిరిగి ఇచ్చిన దాఖలాలు లేవు. వారి వద్దనున్న మద్యం నిబంధనలకు వ్యతిరేకంగా దారి మళ్లిందనే విమర్శలు వినిపించాయి. కొందరు గొలుసు దుకాణాలకు సరకు విక్రయించినట్లు తెలుస్తోంది.

పోలీస్ నిఘా: ఓ వైపు కొత్త దుకాణాలు అదుపు తప్పకుండా ఉండేందుకు నిబంధనలు కఠినతరం చేసిన ఆబ్కారీ శాఖ, పోలీసు శాఖ తోడుగా మరింత కఠినంగా వ్యవహరిస్తామని సంకేతాలు ఇచ్చింది. సీసీ కెమెరాల నిఘా, ఉన్నతాధికారుల దృష్టి, కఠిన నిబంధనలు వెరసి.. ఆదివారం నుంచే మద్య మద్యం కొత్త పాలసీ అమల్లోకి వచ్చింది.

## వయోవృద్ధుల దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

ఎదులాపురం : ఈ నెల 4న జిల్లా పరిషత్తు సమావేశ మందిరంలో ఉదయం నిర్వహించనున్న వయోవృద్ధుల దినోత్సవానికి వృద్ధులంతా పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయ వంతం చేయాలని వయోవృద్ధుల సమాఖ్య జిల్లా అధ్యక్షుడు కస్తాల సుధాకర్ పిలుపునిచ్చారు. స్థానిక పాత్రికేయ ప్రాంగణంలో ఆయన మాట్లాడుతూ కార్యక్రమానికి మంత్రి జోగు రామన్న, ఎంపీ గోడం నగేష్, పురఅధ్యక్షురాలు రంగినేని మనీష, జిల్లా పాలనాధికారి, జిల్లా ఎస్పీతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

# పిల్లనిచ్చిన మామను హత్య చేయించిన అల్లుడు

## హత్య కేసులో ప్రధాన నిందితుడి అరెస్టు

ముప్పాళ్ల : జైలులో పథక రచనచేసి కిరాయి హంతకులతో పిల్లనిచ్చిన మామను హత్య చేయించిన ఓ అల్లుడి ఉదంతమిది. భార్యతో వచ్చిన మనస్పర్థల నేపథ్యంలో కక్ష పెంచుకుని మామను అతడు హత్య చేయించి వీఆర్వో ఎదుట పోలీసులకు లొంగిపోయాడు. మండలంలోని కొంకావారిపాలెంకు చెందిన కోయ అంతయ్య హత్య కేసు మిస్టరీ వీడింది. ఈ హత్య కేసుకు సంబంధించి సత్తెనపల్లి గ్రామీణ సీఐ బి.కోటేశ్వరరావు తెలిపిన వివరాల మేరకు.. కొంకావారిపాలెంకు చెందిన అంతయ్య చిన్న కుమార్తె జ్యోత్స్నను నల్గొండ జిల్లా రెడ్డిగూడెం మండలం కమ్మగూడెం గ్రామానికి చెందిన మారినేని వినోద్‌కుమార్ ప్రేమించి వివాహం చేసుకున్నాడు. వీరిద్దరూ స్వయానా బంధువులు కాగా భీమవరంలో చదువుకుంటూ ఒకరినొకరు ఇష్టపడి పెళ్లి చేసుకున్నారు. అయితే వారి పెళ్లికి అమ్మాయి తల్లిదండ్రులు మొదట ఇష్టం చూపలేదు. తర్వాత కుమార్తె ఇష్టాన్ని కాదనలేక పెళ్లి చేశారు. కొన్ని రోజులకే వారి మధ్య మనస్పర్థలు వచ్చాయి. తనను తీవ్రంగా వేధిస్తున్నాడని జ్యోత్స్న తల్లిదండ్రుల వద్దకు రావడంతో వారు పెద్దలతో పలుమార్లు మాట్లాడించారు. అయినా పరిస్థితిలో మార్పు రాకపోవడంతో గత ఏప్రిల్‌లో ముప్పాళ్ల పోలీసు స్టేషన్‌లో ఆమె గృహహింస ఫిర్యాదు చేసింది. దీంతో నమోదైన కేసులో వినోద్‌కుమార్‌తోపాటు అతడి తండ్రి విజయరాజు, మేనత్త ప్రకాశమ్మ సత్తెనపల్లి సబ్‌జైలులో రిమాండ్ ఖైదీలుగా కొంతకాలం ఉన్నారు. ఈ సమయంలో అచ్చంపేటలో జరిగిన హత్య కేసులో నిందితులుగా రిమాండ్‌లో ఉన్న నరసరావుపేటకు చెందిన షేక్ నాగార్జున, కుంకలగుంట శ్రీనులతో వినోద్‌కుమార్‌కు పరిచయం ఏర్పడింది. భార్యతో మనస్పర్థలు.. తన కుటుంబం జైలు పాలయ్యేందుకు మామ అంతయ్యే కారణమని అతడిని హత్య చేయించాలని అల్లుడు పథక రచన చేశాడు. కిరాయి హత్యలు చేసే నాగార్జున, శ్రీనులతో అతడు మాట్లాడుకున్నాడు. రూ.10 లక్షల కిరాయికి అంతయ్యను హతమార్చేలా వారి మధ్య ఒప్పందం జరిగింది. ఈ నేపథ్యంలో కోర్టు వాయిదాల సమయంలో కిరాయి హంతకులకు తన మామను అతడు చూపించాడు. వారు రెక్కీ చేసి పలుమార్లు హత్యకు ప్రయత్నం చేశారు.

గత నెల 11వ తేదీ రాత్రి 7 గంటల సమయంలో ముప్పాళ్ల నుంచి ద్విచక్ర వాహనంపై కొంకావారిపాలెం వెళ్తున్న అంతయ్యను మార్గం మధ్యలో నాగార్జున, శ్రీను అడ్డుకున్నారు. తమవెంట తెచ్చుకున్న మారణాయుధాలతో చంపేసి పక్కన పడేశారు. ఆ తర్వాత వారు హైదరాబాద్‌కు వెళ్లి రెండు దఫాలుగా రూ.4 లక్షల నగదును వినోద్‌కుమార్ నుంచి తీసుకున్నారు. మృతుడి కుటుంబీకులు అల్లుడిపైనే అనుమానాలు వ్యక్తం చేయడంతో ఆ దిశగా పోలీసులు విచారణ చేశారు. ఈ క్రమంలో స్థానిక వీఆర్వో వద్ద ప్రధాన నిందితుడు వినోద్‌కుమార్ లొంగిపోగా అతడిని కోర్టులో హాజరుపర్చినట్లు సీఐ చెప్పారు. మిగిలిన ఇద్దరు నిందితులతోపాటు ఈ కేసులో ప్రత్యక్షంగా.. పరోక్షంగా పాత్ర ఉన్న వారిని అరెస్టు చేస్తామని ఆయన తెలిపారు. అయితే ఈ హత్య కేసు దర్యాప్తు సరైన విధంగా జరగట్లేదని బాధిత కుటుంబీకులు సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావుకు ఫిర్యాదు చేశారు. దీనిపై సభాపతి పోలీసు అధికారులతో మాట్లాడినట్లు తెలుస్తోంది.

# ఆర్యవైశ్యుల హక్కుల కోసం మహాపాదయాత్ర



గజ్వేల్: రాష్ట్రంలో ఆర్యవైశ్యుల హక్కులను సాధించుకోవటంతోపాటు రూ.వెయ్యికోట్ల నిధితో కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్న ప్రధాన డిమాండుతో ప్రభుత్వానికి తమ సత్తా చాటాలన్న ఉద్దేశంతోనే గజ్వేల్ నుంచి మహాపాదయాత్ర నిర్వహిస్తున్నట్లు జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు. గజ్వేల్‌లోని అయ్యప్ప దేవాలయంలో ఏర్పాటు చేసిన ఆర్యవైశ్య జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఉద్యమ సమంలో పోరాటంలో ముందుండి తమ మద్దతు తెలిపామని ప్రభుత్వం ఏర్పాటైన తరువాత మాత్రం ఆర్యవైశ్యులకు ప్రభుత్వ మద్దతు కంవైందన్నారు. సమాజంలో అన్ని వర్గాలతో కలగలుపుగా ఉండి సమాజ సేవలో ముందుంటున్నప్పటికి ఆర్యవైశ్యుల్లో 75 శాతం కుటుంబాలు అతిపేద స్థితిలో కొట్టు మిట్టాతున్నాయన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలన్నారు. ఆర్యవైశ్యులను ఓటు బ్యాంకుకు ఉపయోగించుకుని వదిలేయాలనుకోవటం తగదన్నారు. కోమటోళ్లను స్మగ్లర్లుగా చిత్రీకరిస్తూ పుస్తకం రాసిన కంచ ఐలయ్యను కఠినంగా శిక్షించటంతోపాటు పుస్తకాన్ని నిషేధించే వరకు తమ పోరాటం ఆపబోమన్నారు. పుస్తకంపై రాష్ట్ర మంత్రి హరీశ్‌రావు తన నిరసన వ్యక్తం చేసి తమకు మద్దతుగా నిలిచారని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్‌పార్టీ మాత్రం ఇప్పటి వరకు నోరు విప్పలేదన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు అయిత నాగరాజు, ఉపాధ్యక్షుడు ఉప్పల మెట్టయ్య, గజ్వేల్ పట్టణాధ్యక్షుడు అత్తెల్లి శ్రీనివాస్, యువజన విభాగం నాయకులు పాల్గొన్నారు.

# పోరుయాత్రలో భాగస్వాములు కావాలి

భిక్కనూరు : రెడ్డిపోరుయాత్రలో ప్రతిరెడ్డి సోదరుడు భాగస్వామి కావాలని సంఘం జిల్లా అధ్యక్షుడు నాగర్తి చంద్రారెడ్డి అన్నారు. ఆయన భిక్కనూరు మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. గాంధీ జయంతి సందర్భంగా సిరిసిల్లా జిల్లా వేములవాడలో రెడ్డిపోరు యాత్రను అధికారికంగా ప్రారంభిస్తున్నామన్నారు. కామారెడ్డి జిల్లా నుంచి సుమారు 2 వేల మందిని తరలిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇక ఈ నెల 4న పోరుయాత్ర మాచారెడ్డి మండల నుంచి జిల్లాలలోకి ప్రవేశిస్తుందని, నాటి నుంచి జిల్లాలో యాత్ర ముగిసేవరకు కనీసం 6 వేల మంది ప్రతినిధులు యాత్రలో పాల్గొంటారన్నారు. జిల్లాకేంద్రంలోకి యాత్ర ప్రవేశించే సందర్భంగా స్వాగతం పలకడానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. రెడ్డిలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడంతో మిగతా డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో అమృతారెడ్డి, రాజిరెడ్డి, హన్మంత్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, మల్లారెడ్డి, రవీందర్‌రెడ్డి, బాపురెడ్డి, అమరసేనారెడ్డి, జనార్దన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వరంగల్‌క్రైం: సుదీర్ఘంగా పోలీసు శాఖలో ఉద్యోగం చేసి పదవీ విరమణ పొందిన ఉద్యోగులు కుటుంబ సభ్యులతో సుఖ సంతోషాలతో ఉండాలని వరంగల్ పోలీసు కమిషనర్ సుధీర్‌బాబు అన్నారు. సెప్టెంబరు 30న పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు వరంగల్ పోలీసు కమిషనరేట్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అభినందించారు. వారికి శాలువలు కప్పి పుష్పగుచ్ఛమిచ్చి సన్మానించారు. పదవీ విరమణ పొందిన వారిలో సబ్ ఇన్‌స్పెక్టర్ సీహెచ్ ఇంద్రారెడ్డి, ఆర్‌ఎస్సై టి.ప్రభుదాస్, ఏఎస్సై జె.రవీందర్‌రెడ్డి, కానిస్టేబుల్ బి.ఏలియా ఉన్నారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు శాఖాపరంగా రావాల్సిన గృహోపకరణాలను అందించారు. ఈ సందర్భంగా సుధీర్‌బాబు మాట్లాడుతూ.. విధి నిర్వహణలో ఒత్తిళ్లతో పోలీసులు వ్యక్తిగతంగా కొన్ని కార్యక్రమాలను హాజరుకాలేకపోయారన్నారు. ఏవైన సమస్యలుంటే నేరుగా వచ్చి తనను కలవవచ్చని తెలిపారు. పోలీసుశాఖ నుంచి పూర్తి సహాయ సహకారాలను అందిస్తామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో డీసీపీలు వేణుగోపాల్‌రావు, ఇస్మాయిల్, ఏసీపీలు విద్యాసాగర్, సదానందం, పరిపాలన అధికారిణి స్వరూపరాణి, ఆర్‌ఐ నాగయ్య, ఇన్‌స్పెక్టర్ విద్యాసాగర్, తిరుమల్, పోలీసు సంక్షేమ అధికారి శ్రీధర్‌రెడ్డి, పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు అశోక్‌కుమార్ గౌడ్ పదవీ విరమణ పొందిన సిబ్బంది కుటుంబ సభ్యులు హాజరయ్యారు.

# రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుంది: భట్టి



ఖానాపురం : రాష్ట్రంలో అరాచక, నిరంకుశత్వ పాలన సాగుతుందని కాంగ్రెస్ పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షుడు భట్టి విక్రమార్క అరోపించారు. దాడికి గురైన ప్రైవేటు ఆస్పత్రిని భట్టి సందర్శించారు. ఐసీయూలోకి తమను అనుమతించలేదని రోగి బంధువులు వైద్యుడు, ఆస్పత్రి పై దాడి చేసిన నేపథ్యంలో భట్టి ఆస్పత్రిని సందర్శించారు. దాడికి గురైన వైద్యుడు డా.రవిని పరామర్శించారు. ఆస్పత్రి యాజమాన్యంతో మాట్లాడారు. ఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ రాష్ట్రంలో తెరాస అరాచకాలకు అంతే లేకుండా పోయిందన్నారు. ఇల్లెందులో తెరాస నాయకులు, కార్యకర్తలు మున్సిపల్ కమిషనర్ తన విధులు తాను నిర్వర్తించినందుకు ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల ఎదుట దాడి చేసి గాయపరచడం ఎంతవరకు సబబన్నారు. ఇలా దాడులు చేస్తూ సమాజానికి ఏం చెప్పాలనుకుంటున్నారని ప్రశ్నించారు. ఖమ్మంలో వైద్యులు రాత్రి ధర్నా నిర్వహించి నిరసన తెలిపితే కనీసం స్థానిక ఎమ్మెల్యే వచ్చి పరామర్శించిన పాపాన పోలేదన్నారు. తెరాస నాయకులు ఒక్కరూ కూడా వైద్యుల పట్ల సానుభూతి చూపలేదన్నారు. రాష్ట్రంలో వ్యక్తు ల పట్ల, సంస్థల పట్ల దాడులు చేసుకుంటూ పోతే సహించేది లేదని ప్రజలను ఎలా కాపాడుకోవాలో తమకు తెలుసన్నారు. దాడులకు వ్యతిరేకంగా కార్యాచరణ చేపడతామన్నారు. భట్టి వెంట జిల్లా అధ్యక్షుడు ఐతం సత్యం, కార్పొరేటర్లు వడ్డేబోయిన నరసింహారావు, బాల గంగాధర్ తిలక్, నాయకులు మిక్కిలినేని నరేంద్ర, తాజుద్దీన్, చోటా బాబా, సీతారాములు తదితరులు ఉన్నారు.

ఖమ్మంలో వైద్యులపై దాడులను నిరసిస్తూ ఐఎంఏ ఆధ్వర్యంలో వైద్యులు అన్ని ప్రైవేటు ఆస్పత్రులో బయటి రోగులకు వైద్య సేవలు నిలిపి వేశారు. దీంతో రోగులు తీవ్ర ఇబ్బంది పడ్డారు.

# శ్రమిస్తే విజయం తథ్యం

వినాయక్‌నగర్ : భవిష్యత్తులో ఉన్నతస్థాయికి చేరాలంటే ప్రతి వ్యక్తి తమ లక్ష్యాల కోసం శ్రమించక తప్పదని, శ్రమతోనే విజయం సాధించవచ్చునని నిజామాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు చంద్రసేన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఎంఎస్‌ఎర్ పాఠశాల మైదానంలో హైదారాబాద్ క్రికెట్ జట్టుకు ఎంపికైన అనికేత్‌రెడ్డిని నిజామాబాద్ క్రికెట్ అసోసియేషన్ తరఫున సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఇటీవల చెన్నైలో జరిగిన బుచ్చిబాబు టోర్నమెంటులో ఉత్తమ ప్రతిభ కనబరిచి జట్టు విజయానికి కీలక పాత్ర పోషించిన జిల్లా క్రీడాకారుడు అనికేత్‌రెడ్డిని హైదారాబాద్ అండర్-19 క్రికెట్ జట్టుకు ఎంపిక చేయటంతో జిల్లా క్రీడాకారులకు స్ఫూర్తి లభించిందన్నారు. ఎంపికచేసిన అపెక్స్ కౌన్సిల్ హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్‌కు కృతజ్ఞతలు చెప్పారు. అక్టోబరు 7 నుంచి 14 వరకు బెంగళూర్‌లో జరిగే విన్నోమాంకెడ్ ట్రోఫీకి హైదారాబాద్ అండర్-19 క్రికెట్ జట్టుకి అనికేత్‌రెడ్డిని సారథిగా ఆడనున్నాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ క్రికెట్ అసోసియేషన్ కోశాధికారి శ్రీనివాసరావ్, కోచ్ సురేష్, సురజ్, శ్యామలవర్ధన్, పారస్, సునిల్, రాజేష్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

### గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకుల మౌనదీక్ష

నర్సంపేట: నర్సంపేట పట్టణ ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కత్తి వెంకటస్వామి ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు సోమవారం స్థానిక గాంధీ విగ్రహం వద్ద మౌనదీక్ష చేపట్టారు. అంతకుముందు ఆయన మాట్లాడుతూ.. పట్టణ ప్రజలకు శుద్ధి చేసిన మంచినీటిని అందించాలని పట్టణమంతా మురుగుకాల్వలు నిర్మించాలని గ్రీన్‌ల్యాండ్స్‌ను పరిరక్షించాలని ఆయన కోరారు.

# వైభవంగా విజయదశమి వేడుకలు

హైదరాబాద్ : విజయదశమి వేడుకలను జిల్లాలో వైభవంగా జరుపుకొన్నారు. జిల్లా కేంద్రంలోని జడ్పీ మైదానంలో సాయంత్రం నిర్వహించిన బాణాసంచా ఉత్సవాలు, రావణాసురుడి వధ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఉదయం ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. సాయంత్రం శమీవృక్ష పూజ అనంతరం జమ్మిని పంచుకొంటూ ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకొన్నారు. జిల్లా కేంద్రంలో పాలమూరు దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన విజయదశమి వేడుకలకు ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్, కేంద్ర మాజీ మంత్రి జైపాల్‌రెడ్డి, పుర ఛైర్‌పర్సన్ రాధ, మాజీ మంత్రి పి.చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ జగదీశ్వర్‌రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఆర్య సమాజ్ మందిరంలో ఉదయం 8 గంటలకు దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దేవయజ్ఞం, వేదోపదేశం నిర్వహించారు. అనంతరం బ్రాహ్మణవాడలోని కన్యకా పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడి నుంచి వూరేగింపు ప్రారంభించారు. పట్టణంలోని హనుమాన్ వ్యాయామశాఖ నిర్వాహకుడు గౌలి వెంకటేష్ ధ్వజాన్ని ధరించి రాగా రాంమందిర్ చౌరస్తాలోని దసరా కట్ట దగ్గర జన సమ్మేళనాన్ని నిర్వహించారు. ఆర్య సమాజం అధ్యక్షుడు డా.ఎం.భరద్వాజ్ నారాయణరావు ద్వారా ధ్వజారోహణం చేశారు. దసరా కట్ట వద్ద కేంద్ర మాజీ మంత్రి జైపాల్‌రెడ్డి ధ్వజధారి గౌలి వెంకటేష్‌కు స్వాగతం పలికారు.

గడియారం కూడలిలో ధ్వజధారి వూరేగింపునకు మాజీ మంత్రి పి.చంద్రశేఖర్, డీసీసీ అధ్యక్షుడు ఒబేదుల్లా కొత్వాల్, మాజీ ఎమ్మెల్సీ జగదీశ్వర్‌రెడ్డి, తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎన్‌పీ.వెంకటేష్‌తో పాటు పలువురు రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు స్వాగతం పలికారు. అనంతరం ర్యాలీ రాజీవ్ కూడలి మీదుగా జడ్పీ మైదానానికి ర్యాలీ చేరుకుంది.

ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆచార్యులు కసిరెడ్డి వెంకట్‌రెడ్డి జడ్పీ మైదానంలో దసరా సందేశాన్ని ఇచ్చారు. విజయదశమి స్ఫూర్తితో చెడును వీడి మంచిని ఆచరిద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమాల్లో పుర ఛైర్‌పర్సన్ రాధ, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ రాజేశ్వర్‌గౌడ్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ రాజేశ్వర్, ప్రతినిధులు మాల్యాద్రిరెడ్డి, సురేందర్‌రెడ్డి, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# దారి దోపిడీలకు పాల్పడుతున్న ముఠా అరెస్టు

## ఆరుగురు నిందితుల అరెస్ట్, రెండు వాహనాలు స్వాధీనం




నిజామాబాద్ : నిజామాబాద్, నిర్మల్ జిల్లాలో దారి దోపిడీలకు పాల్పడుతున్న ఓ అంతరాష్ట్ర ముఠాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మొత్తం ఆరుగురు దొంగలను అదుపులోకి తీసుకొని రెండు వాహనాలు, చరవాణిలు స్వాధీనం చేసుకున్నారు. నిజామాబాద్ పోలీసు కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ ఆనంద్‌కుమార్ పూర్తి వివరాలు వెల్లడించారు. నాందేడ్ జిల్లాకు చెందిన ఇమ్రాన్, అన్వర్‌ఖాన్, తయ్యబ్, రఫీక్, మస్తాన్, అమీర్ అనే ఆరుగురు ఓ దొంగల ముఠాగా ఏర్పడ్డారు. ఈ ముఠాకు ఇమ్రాన్ నాయకత్వం వహిస్తున్నారు. వీరంతా కలిసి తొలుత సెప్టెంబరు 22న నిజామాబాద్ జిల్లాలోని నవీపేట్ పోలీసు స్టేషను పరిధిలోని ఫకీరాబాద్-యంచ మధ్యలో ఓ దారి దోపిడీకి పాల్పడ్డారు. మొక్కజొన్న లోడుతో వెళ్తున్న గుజరాత్‌కు చెందిన లారీని అడ్డగించి డ్రైవర్లు, క్లీనర్‌పై దాడికి పాల్పడ్డారు. అనంతరం వారి నుంచి రూ.24 వేల నగదు, చరవాణిలు అపహరించుకెళ్లారు. తిరిగి అక్కడి నుంచి బోధన్, రుద్రూర్, వర్ని, బాన్సువాడ మీదుగా మల్లారం అటవీ ప్రాంతంలో బియ్యం లోడుతో వెళ్తున్న డీసీఎం వ్యాను అడ్డగించి వారి నుంచి రూ.4 వేల నగదుతో పాటు చరవాణిలు దోపిడీ చేశారు. అనంతరం 26న రాత్రి నిర్మల్ జిల్లా ముథోల్‌లో మరో దోపిడీకి పాల్పడ్డారు. ఓ లారీని అడ్డగించి రూ.లక్ష దోపిడీ చేసి ఉడాయించారు. వరుస ఘటనల నేపథ్యంలో ఉభయ జిల్లాల పోలీసులు అప్రమత్తమయ్యారు. నిజామాబాద్ జిల్లాలో నిజామాబాద్ నార్త్ రూరల్, రుద్రూర్ పోలీసులు రెండు బృందాలుగా విడిపోయి గాలింపు చేపట్టారు. గతంలో దోపిడీలకు పాల్పడిన ముఠాలపై అనుమానం వచ్చి నిజామాబాద్ నార్త్ రూరల్ సీఐ బుచ్చయ్య ఆ దిశగా దర్యాప్తు చేపట్టారు. ఇందులో భాగంగా నాందేడ్‌కు చెందిన ఇమ్రాన్ ముఠా పనేనని ఆధారాలు లభించాయి. లోతుగా దర్యాప్తు చేయటంతో సదరు ముఠా పోలీసులకు చిక్కింది. దీంతో ఆరుగురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రెండు బొలేరో వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. రూ.23 వేల నగదుతో పాటు చరవాణిలు స్వాధీనం చేసుకొని నిందితులను రిమాండుకి పంపారు.

ఈ ముఠా గత నెల రోజులుగా నిజామాబాద్, నిర్మల్ జిల్లాలో వరుస దారిదోపిడీలకు పాల్పడుతోంది. అయితే దోపిడీకి పాల్పడిన ప్రతీసారి బొలేరో వాహనాలు ఉపయోగించారు. తెలుపు, నీలి రంగు గల రెండు బొలేరో వాహనాలను దోపిడీ సమయంలో వాడారు. ఈ వాహనాలు వాడిన ప్రతీసారి తప్పుడు నంబర్లు ప్లేట్లు వినియోగించారు. ఒకసారి దొంగతనం చేసిన తర్వాత తిరిగి కొత్తగా నంబరు ప్లేట్లు మార్చుతున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. ముఠా నాయకుడిగా ఉన్న ఇమ్రాన్‌పై గతంలో మహారాష్ట్రలోను దారి దోపిడీ కేసులు ఉన్నాయి.

దారి దోపిడీల నేపథ్యంలో నిజామాబాద్, నిర్మల్ జిల్లాల పోలీసులు తీవ్రంగా గాలింపు చేపట్టారు. వీరితో పాటు మహారాష్ట్ర పోలీసులు వీరికోసం గతం నుంచి గాలిస్తున్నారు. తాజాగా నవీపేట, మల్లారం వద్ద జరిగిన దారి దోపిడీ ఆధారంగా నార్త్ రూరల్ సీఐ బుచ్చయ్య ఆధ్వర్యంలో కేసు దర్యాప్తు ముందుకు సాగించగా ఎట్టకేలకు ముఠా పోలీసులకు పట్టుబడింది.

అంతరాష్ట్ర దారి దోపిడీ ముఠాను పట్టుకోవటంలో క్రియాశీలకంగా పనిచేసిన పోలీసులను ఏసీపీ ఆనంద్‌కుమార్ ప్రత్యేకంగా అభినందించారు. చిన్నపాటి ఆధారాల సాయంతో ముఠాను పట్టుకోవటం గొప్ప విషయమన్నారు.

ఈ విషయమై నిజామాబాద్ నార్త్ రూరల్ సీఐ బుచ్చయ్య, ఎస్సై ఉపేందర్‌రెడ్డి, సిబ్బంది నర్సయ్య, వేణుగోపాల్, శేఖర్‌బాబు, పీర్‌చంద్, మనోహర్, సందీప్, శ్రీనివాస్‌లను ప్రత్యేకంగా అభినందించారు. వీరికి త్వరలోనే రివార్డు అందిస్తామన్నారు.

# 3న రైతు సమన్వయ సమితులపై నిరసన



నిజామాబాద్ : అంబేడ్కర్ రచించిన రాజ్యాంగానికి విరుద్ధంగా తెలంగాణ ప్రభుత్వం రైతు సమన్వయ సమితుల పేరుతో జీవో 39, 42 లను విడుదల చేయడాన్ని నిరసిస్తూ నిరసన కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించినట్లు ఐకాస ఛైర్మన్ గోపాల్‌శర్మ తెలిపారు. జిల్లా కేంద్రంలోని జిల్లా ఐకాస కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మట్లాడారు. రాజ్యంగ మౌలిక సూత్రాలు, గాంధీ గ్రామ స్వరాజ్యమునకు విరుద్ధంగా జీవోలను విడుదల చేయడం సరికాదన్నారు. గతంలో 73, 74 సవరణ ప్రకారం అన్ని అధికారాలు గ్రామ పంచాయతీలకు ఉండాలి.. కానీ ముఖ్యమంత్రి కేసీఆర్ విడుదల చేసిన ఈ జీవోలు గ్రామీణ ప్రాంతాల వాతావరణాన్ని కలుషితం చేసే విధంగా ఉన్నాయన్నారు. వర్గపోరుకు తెర లేపినట్లు అవుతుందన్నారు. గ్రామ సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులందరి అధికారాలు హరించే విధంగా జీవోలు ఉన్నాయన్నారు. ఈ జీవోలు కేవలం రాజకీయంగా తెరాస కార్యకర్తలకు అవకాశం కల్పించడానికే మాత్రమే పనికి వసుందన్నారు.

ఈ విషయాలను దృష్టిలో ఉంచుకొని ఈ నెల 3న ఉదయం 10 గంటలకు మాక్లూర్ మండల కార్యాలయం ఎదుట సత్యాగ్రహ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ ఆకుల లలిత, తాహెర్ బిన్ హందాన్, తదితరులు పాల్గొన్నారు.

